

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న బీసీ ఉద్యమ నేతలు

46 జీఓను రద్దు చేయండి: బీసీ ఉద్యమ నేతలు

మన్సూరాబాద్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 23శాతం రిజర్వేషన్‌ను అమలు చేస్తూ తీసుకువచ్చిన 46జీఓను రద్దు చేయాలని ఎల్బీనగర్ బీసీ ఉద్యమ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం, న్యాయ దినోత్సవాన్నిను పురస్కరించుకుని 42శాతం బీసీలకు రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం ఎల్బీనగర్‌లోని మహనీయుల విగ్రహాల వద్ద డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 42శాతం బీసీ రిజర్వేషన్ పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరును వ్యతిరేకిస్తూ ప్లకార్డుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమ నేతలు మాట్లాడుతూ రాజ్యాంగం ఉద్దేశించిన సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా బీసీల హక్కులను కాలరాసేలా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ బీసీ జేఏసీ అధ్యక్షుడు దుస్స యాదగిరి, బీసీ ఉద్యమ నాయకులు బొమ్మ రఘురాంనేత, చామకూర రాజు, ఎర్రమాద వెంకన్న, కేవీ గౌడ్, విశ్వనాథుల పుష్పగిరి, ఉపేంద్ర యాదవ్, బొల్లంపల్లి అంజనేయులు, తఢ్క యాదగిరి, కొండల్‌గౌడ్, సింగారం శ్రీనివాస్, లింగేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేతారెడ్డి

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

సైదాబాద్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనులు నాణ్యతగా ఉండేలా చూడాలని ఐఎస్‌సదన్ కార్పొరేటర్ జంగం శ్వేతారెడ్డి అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. బుధవారం వినయ్‌నగర్‌లో రూ.32.10లక్షలు, భాను నగర్‌లో రూ.10.30 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మధుకర్ రెడ్డి, వినయ్‌నగర్, భానునగర్ కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న రాంరెడ్డి, కృష్ణ

బడంగ్‌పేట్‌లో మురుగు సమస్యకు చెక్

సరూర్‌నగర్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ ఎంఆర్‌ఆర్ కాలనీ, రాజీవ్ గృహకల్పతో పాటు పరిసర కాలనీలలో రూ.25లక్షల వ్యయంతో మురుగు సమస్యకు చెక్ పెట్టేందుకు అధికారులు పనులు ప్రారంభించారు. బీరప్ప గుడి సమీపంలోని రోడ్డు మలుపు వద్ద డ్రైనేజీ నిండిపోయి రోడ్డు మీద పారుతోంది. అల్మాస్‌గూడ 24వ డివిజన్, 25వ డివిజన్‌లకు చెందిన మాజీ కార్పొరేటర్లు ఈ సమస్యను ఎమ్మెల్యే సబితారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె అధికారులతో చర్చించి సదరు రెండు డివిజన్లకు కేటాయించిన నిధుల నుంచి రూ.25లక్షలను డ్రైనేజీ కోసం వినియోగించుకోవాలని సూచించారు. దాంతో అధికారులు పెద్ద సైజు సిమెంటు పైపులు తెచ్చి బీరప్ప గుడి మలుపు నుంచి ఎస్సీ శ్మశానవాటికి వరకు భూగర్భ డ్రైనేజీ నిర్మాణం పనులను చేపట్టారు. ఈ క్రమంలో బుధవారం 24వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి, అల్మాస్‌గూడ మాజీ సర్పంచ్ ముత్యాల కృష్ణ డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చిన్నారిపై అత్యాచారం.. ప్రభుత్వ ఉద్యోగికి 25ఏళ్ల జైలు

బర్కత్‌పుర, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన ప్రభుత్వ ఉద్యోగికి న్యాయస్థానం 25 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధించింది. కాచిగూడ పీఎస్ సీఐ జ్యోత్స్న తెలిపిన వివరాల ప్రకారం.. భర్త చనిపోవడంతో బాధిత చిన్నారి తల్లి కాచిగూడలోని ఓ అద్దె ఇంట్లో ఉంటుంది. రెండేళ్ల కుమార్తెను బంధువుల ఇంట్లో వదిలి పనికి వెళ్లేది. ఒకరోజు బాలికకు రక్తస్రావం కావడంతో అనుమానం వచ్చిన తల్లి ఆస్పత్రికి తీసుకెళ్లగా, వైద్యులు పరీక్షించి లైంగిక దాడి జరిగినట్లు తెలిపారు. పాపను బంధువుల ఇంట్లో వదిలి వెళ్లినప్పుడే ఈ ఘటన జరిగిందని పాప తల్లి అప్పుడు కాచిగూడ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు ప్రభుత్వ ఉద్యోగి సర్దార్ త్రిలోకసింగ్ (50)పై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం ఈ కేసు తుది తీర్పువెలువడింది. నాంపల్లి 12వ అదనపు సెషన్స్ జడ్జి నిందితుడు త్రిలోకసింగ్‌కు 25 ఏళ్ల కఠిన కారాగార శిక్షతోపాటు రూ.10 వేల జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు. జరిమానా చెల్లించకపోతే మరో ఆరు నెలలు శిక్ష అనుభవించాలని తీర్పు ఇచ్చినట్లు తెలిపారు.

అనాథ విద్యార్థి గృహం నుంచి ఇద్దరు పరార్



నాగేంద్ర



ఫర్హాన్

కొత్తపేట, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చిత్రాలేఅవుట్ వద్ద ఉన్న అనాథ విద్యార్థి గృహం నుంచి ఇద్దరు బాలురు పరారయ్యారు. ఎస్‌ఐ మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం.. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారు రెండు రోజుల క్రితం అనాథలైన మహ్మద్ ఫర్హాన్ (15), బి.నాగేంద్ర (17) అనే బాలురను అనాథ విద్యార్థి గృహంలో చేర్పించారు. ఈ నెల 24న రాత్రి అందరూ నిద్రపోయిన తర్వాత ఆ ఇద్దరు బాలురు పరారయ్యారు. సమాచారం అందుకున్న గృహ ఇన్‌చార్జి కర్రి సురేష్ బుధవారం ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా వారిద్దరూ ప్రహరీ దూకి పరారైనట్లు గుర్తించారు. కేసు దర్యాప్తులో ఉంది.



అయ్యప్పస్వామి మహాపడిపూజలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఉపేందర్‌రెడ్డి

ఘనంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ

ఎల్బీనగర్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని ఎన్‌టీఆర్‌నగర్‌లో అయ్యప్పస్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. శ్రీఖిల్లా మైసమ్మ దేవాలయం డైరెక్టర్ రాజు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడిపూజలో అయ్యప్పలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ మహాపడిపూజలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, నాయకులు చందు, ప్రేమ్‌నాయక్, భాస్కర్ నాయక్, వెంకటేష్‌గౌడ్, రవినాయక్, నాన్ నాయక్, పాండు, సంతోష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను కాపాడాలి

- రాచకొండ సీపీ సుధీర్‌బాబు
- ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



జీఎస్‌ఐలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బసాబ్ ముఖోపాధ్యాయ



హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న సీపీ సుధీర్‌బాబు

హైదరాబాద్ సిటీ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, అనుభవిస్తూ బాధ్యతలను పాటిస్తూ సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను ప్రతి ఒక్కరూ కాపాడాలని రాచకొండ సీపీ జి.సుధీర్‌బాబు సూచించారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నేరేడ్‌మెట్ కమిషనరేట్‌లో 'సంవిధాన్ దివస్'ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీ సుధీర్‌బాబు రాజ్యాంగ ప్రవేశిక చదివి వినిపించడంతో పాటు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రాజ్యాంగం దేశానికి మార్గదర్శనం చేస్తుందని, ప్రతి పౌరుడు దాని స్ఫూర్తిని కాపాడే బాధ్యత వహించాలని సూచించారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహించుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ డీసీపీ జి.నరసింహారెడ్డి, అడ్మిన్ డీసీపీ ఇందిర, అడిషనల్ డీసీపీ శివకుమార్‌తో పాటు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

హయత్‌నగర్‌లో..

హయత్‌నగర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఇందిర రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగాధిపతి శ్రీపతి నాయుడు, అధ్యాపకులు శ్రీనివాస్‌రెడ్డి, నరసింహ, మధు, యాదగిరిరెడ్డి, శారద, ధన్‌రాజ్, నాగరాజ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఇంజాపూర్‌లో...

తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్‌లో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ కార్యాక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీఎస్‌పీ అధ్యక్షుడు పట్నం రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ చిత్రపటానికి బీఎస్‌పీ నేతలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రవి కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీఎస్‌పీ నాయకులు బాబు, రాజు, రఘు, రంజిత్‌కుమార్, యాదగిరి, సుదర్శన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ముసారాంబాగ్ చౌరస్తాలో...

చాదర్‌ఘాట్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముసారాంబాగ్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘాల జేఏసీ అధ్యక్షుడు బ్యాగరి అనంతయ్య బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వీరేష్, ఎస్.మహేష్, శేఖర్, పప్పు లక్ష్మణ్, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జీఎస్‌ఐలో...

మన్సూరాబాద్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): నాగోల్ బండ్లగూడలోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జీఎస్‌ఐ) సంస్థలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎస్‌ఐ సంస్థ అడిషనల్ డైరెక్టర్ జనరల్, విభాగాధిపతి బసాబ్ ముఖోపాధ్యాయ సంస్థ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ హర్మోహన్ మిశ్రా, డిప్యూటీ డీజీలు కేవీ మారుతి, అజయ్ నిర్వాన్, ఎస్‌ఎం సయీం, ఎంఎన్ ప్రవీణ్, ఇతర అధికారులు బెనర్జీ, ఎస్.తారకేశ్వర్‌రావు, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ చైర్మన్ అదర్ల మహేష్, జె.రాజశేఖర్, ఇతర ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



ముసారాంబాగ్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్మిక సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అనంతయ్య తదితరులు

బడంగ్‌పేట్‌లో...

సరూర్‌నగర్ : రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం బడంగ్‌పేట్ కార్పొరేషన్‌కు చెందిన కాంగ్రెస్ దళిత నేత సూర్లగంటి విజయ్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎం.నరేందర్, ఎస్.రంజిత్‌కుమార్, వాసూనాయక్, వి.నరసింహ, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చంపాపేటలో..

సైదాబాద్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం చంపాపేటలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంధం వెంకటేశ్వర్లు, లెక్చరర్లు శ్యామ్, రమణయ్య రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు



మాక్ అసెంబ్లీ నిర్వహించిన విద్యార్థులతో అధ్యాపకులు

అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: మల్‌రెడ్డి రాంరెడ్డి

మన్సూరాబాద్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): రాజకీయాలకు అతీతంగా అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ గణేష్‌నగర్ కాలనీ, సాయినాథ్‌కాలనీలకు సంబంధించి నూతనంగా నిర్మించిన ప్రధానరోడ్డును స్థానిక కార్పొరేటర్, జీహెచ్ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్‌లతో కలిసి రాంరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ రెండేళ్లలోనే రూ.300కోట్లకు పైగా నిధులను ఎల్బీనగర్‌లో అభివృద్ధి పనులకు కేటాయించారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అభివృద్ధిని పక్కనబెట్టి అల్లర్లు సృష్టించడమే ఎజెండాగా పనిచేస్తున్నారని ఆరోపించారు. గణేష్‌నగర్ ప్రాంతంలో ముంపు సమస్యకు రూ.1.80కోట్లతో శాశ్వత పరిష్కారం చూపామని అన్నారు. కాంగ్రెస్‌కు బీజేపీ బీ-టీంగా పనిచేస్తుందని బీఆర్‌ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారని, ప్రాంత అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం ముందు పార్టీలు, నాయకులు అతీతమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎ.సత్యనారాయణరావు, ప్రధానకార్యదర్శి రావి సతీష్‌చంద్, కాలనీ నేత మౌలానా బాబా, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జైపాల్‌రెడ్డి, సత్యనారాయణ, మన్సూరాబాద్ బీజేపీ అధ్యక్షుడు మునగాల హరీష్‌రెడ్డి, బీజేపీ నేత సంతోష్‌కుమార్, శ్రీధర్‌గౌడ్, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.



గణేష్‌నగర్ ప్రధాన రోడ్డును ప్రారంభిస్తున్న మల్‌రెడ్డి రాంరెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, ఈశ్వరమ్మ యాదవ్

మందుబాబులకు కౌన్సెలింగ్

కొత్తపేట, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరమని టీటీఐ ఇన్‌స్పెక్టర్ అర్జున్ రాచపుడి, ఎస్‌పీటీ అమరవర్ధన్‌రెడ్డి, ఏఎస్‌ఐ సోమ్‌నాథ్ అన్నారు. రాచకొండ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వారిలో 51 మంది మద్యం ప్రియులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో టీటీఐ లెక్చర్ హాల్‌లో బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. కౌన్సెలింగ్‌లో భాగంగా సిబ్బంది ప్రదీప్, రమేష్ సందేశాత్మక గీతాలు, మద్యంమత్తులో వాహనాలు నడపడంతో జరిగిన పలు ప్రమాదాల వీడియో క్లిప్పులను, ప్రముఖుల సందేశాలనూ ప్రదర్శించారు.

భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు



పాలకావడి ఊరేగింపులో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి, బాలకిషన్, అరవింద్



శివసాయినగర్‌లో సుబ్రహ్మణ్య షష్టి వేడుకల్లో పాల్గొన్న భక్తులు

ఎల్బీనగర్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): సుబ్రహ్మణ్య షష్ఠిని పురస్కరించుకుని బుధవారం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సరూర్‌నగర్‌లోని బంగారు మైసమ్మ కాశీ వైద్యనాథేశ్వర దేవాలయంలో వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. తెల్లవారుజామున ఆలయ ఫౌండర్ సభ్యులు బేర బాలకిషన్, ఆకుల అరవింద్‌కుమార్ ఆధ్వర్యంలో బంగారు మైసమ్మ దేవాలయం నుంచి సరూర్‌నగర్ పురవీధుల గుండా భారీ స్థాయిలో పాలకావడి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం కావడిలోని పాలు, పెరుగు, నెయ్యి, పంచదార, తేనే, జీడిపప్పు వంటి పదార్థాలతో దేవాలయంలో స్వామివారికి అభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, జీహెచ్ఎంసీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానం మాజీ డైరెక్టర్ బబ్బూరి ఆనంద్‌కుమార్‌గౌడ్, గడ్డిఅన్నారం బీఆర్‌ఎస్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. సాయంత్రం జరిగిన కల్యాణోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సరూర్‌నగర్ ఎస్‌ఐ శిరీష, ఏఎస్‌ఐ ప్రభాకర్ తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

మీర్‌పేట్, బడంగ్‌పేట్‌లలో...

సరూర్‌నగర్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): సుబ్రహ్మణ్య షష్టి వేడుకలను బుధవారం మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పలు కాలనీలు, గ్రామాల్లోని ఆలయాల్లో సుబ్రహ్మణ్య స్వామి చిత్రపటం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. మీర్‌పేట్ శివసాయినగర్ కాలనీలోని శ్రీగౌరీ నీలకంఠేశ్వరస్వామి సమేత లక్ష్మీగణపతి ఆలయంలో శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామికి పూజలు చేసి, అనంతరం నాగదేవతకు పంచామృతాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, కాలనీ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

కర్మన్‌ఘాట్‌లో...

సంతోష్‌నగర్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): కర్మన్‌ఘాట్‌లోని శ్రీ ధ్యానాంజనేయ స్వామి దేవస్థానంలో బుధవారం సుబ్రమణ్యస్వామి షష్టిని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో స్వామి వారికి విశేష అభిషేకం, అర్చనలు, హోమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కార్యనిర్వహణ అధికారిణి లావణ్య, చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణరెడ్డి, ధర్మకర్తలు ఏర్పాట్లు చేశారు.



సుబ్రమణ్యస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కార్మిక శాఖ గుర్తింపు పొందిన వారికే సంక్షేమ పథకాలు

చాదర్‌ఘాట్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): కార్మిక శాఖ గుర్తింపు పొందిన కార్మికులకే సంక్షేమ పథకాలు వర్తిస్తాయని రాష్ట్ర కార్మిక సంఘాల జేఏసీ అధ్యక్షుడు బ్యాగరి అనంతయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర కార్మికుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలపై బుధవారం దిల్‌సుఖ్‌నగర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పథకాలపై అవగాహన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికులందరు తప్పనిసరిగా కార్మిక శాఖ జారీ చేసే గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పథకాలపై కార్మికులకు అవగాహన కల్పించే కార్యక్రమం 10రోజుల పాటు వివిధ ప్రాంతాల్లో జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భగవతి, బాలరాజు, స్వామి, మహేష్, శ్రీనివాస్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్‌లో ప్లేస్‌మెంట్ డ్రైవ్

అబ్దుల్లాపూర్‌మెట్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామ పరిధిలోని బ్రిలియంట్ గ్రూప్ ఆఫ్ టెక్నికల్ ఇనిస్టిట్యూషన్స్‌లో బుధవారం తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్(టాస్క్) సహకారంతో ప్రముఖ ఐటీ కంపెనీ కాగ్నిజెంట్ ఆన్ క్యాంపస్ పూల్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించింది. సాఫ్ట్‌వేర్ డెవలపర్, ప్రోగ్రాం అనాలసిస్ట్ ఉద్యోగాల కోసం నిర్వహించిన ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌కు రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్‌లోని పలు ఇంజనీరింగ్ కళాశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూలను నిర్వహించారు. వాటిలో ప్రతిభ చాటిన విద్యార్థులను కాగ్నిజెంట్ సంస్థ ఎంపిక చేసుకుందని టాస్క్ కో-ఆర్డినేటర్ దీపారెడ్డి తెలిపారు. కళాశాల చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ దుర్గాప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు కళాశాలలో క్యాంపస్ సెలెక్షన్స్ నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ షేక్ రుస్తుం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్రకుమార్, వీరన్న, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

సంతోష్‌నగర్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నిబంధలను పాటిస్తూ ఆటోలు నడపుకోవాలని సంతోష్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ అసిఫ్ సూచించారు. బుధవారం ఐఎస్‌సదన్ చౌరస్తాలో ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. నిబంధనలు ఉల్లంఘించి ఆటోలు నడిపిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు వెంకటప్ప సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కవర్డ్ కండక్టర్ల ఏర్పాటు

చాదర్‌ఘాట్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): వర్షం కురిసినా, గాలి దూమారం వీచినా, చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ తీగలపై పడిన వెంటనే విద్యుత్ షాట్ సర్క్యూట్ జరిగి విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, అంతరాయం ఏర్పడడం వంటి సమస్యలను శాశ్వత పరిష్కరించేందుకు చాదర్‌ఘాట్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో కవర్డ్ కండక్టర్ విద్యుత్ తీగలను ఏర్పాటు చేస్తున్నారు. సబ్‌స్టేషన్ ఏఈ ప్రసాద్‌తో కూడిన సిబ్బంది సబ్‌స్టేషన్ పరిధిలోని దాదాపు 2కిలో మీటర్ల వరకు విద్యుత్ తీగల స్థానంలో కవర్డ్ కండక్టర్ విద్యుత్ తీగలుగా మార్చే పనులు ఇప్పటికే దాదాపుగా పూర్తిగా కావచ్చిందన్నారు. గురువారం నాటికి పూర్తి కానుంది. కవర్డ్ కండక్టర్ ఏర్పాటుతో విద్యుత్ చౌర్యానికి పూర్తి స్థాయిలో చెక్ పెట్టే అవకాశముందని చాదర్‌ఘాట్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ ప్రసాద్ తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): టీఎస్‌ఎస్‌పీడీసీఎల్ ఆస్మాన్‌ఘడ్ డివిజన్ పరిధిలోని మరమ్మతు పనుల కారణంగా గురువారం 11కేవీ ఏసీపీ ఆఫీస్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని డీఈ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఏసీపీ ఆఫీస్, సైదాబాద్ మెయిన్ రోడ్డు, అమీన్ కాలనీ, జాకీర్ హుస్సేన్ కాలనీ పరిసర ప్రాంతాలలో ఉదయం 10నుంచి సాయంత్రం 5 గంటల వరకు, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈ తెలిపారు.

● వివాహ వేడుకలో బీజేపీ నేతలు



నాగోల్‌లోని శ్రీసాయిరాం గార్డెన్స్‌లో బుధవారం జరిగిన బీజేపీ నాగోల్ డివిజన్ అధ్యక్షుడు పంగ శ్రీకాంత్ వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదిస్తున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, చిత్రంలో బీజేపీ ఎల్బీనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి, జీహెచ్ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేంద్రనాథ్ యాదవ్, కార్పొరేటర్లు చింతల అరుణాసురేంద్రనాథ్ యాదవ్, వంగా మధుసూదన్‌రెడ్డి తదితరులు - మన్సూరాబాద్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి)